


# మన దునియా

Our News Our World

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
మన దునియా
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 262 | మే 20 బుధవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


## దేగాం గ్రామంలో

# ఇటుక బట్టీలలో కూలీల కన్నీటి గాథలు!

- కష్ట జీవుల కష్టాల వెతలు కనిపెట్టిన న్యాయ సేవ సంస్థ
- ఇటుక బట్టీల కూలీలు పునరావాస కేంద్రానికి తరలింపు
- చాలి చాలని వేతనాలతో పని చేస్తున్న బక్క పలచని ప్రాణాలు, గర్భిణీలు
- కూలీల భద్రతకు భరోసా కల్పించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారత లక్ష్మి

## కూలీల కష్టాలకు చేయూత!




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

నిజామాబాద్ జిల్లా కార్మికులకు వెట్టిచాకిరి నుంచి విముక్తి కల్పించిన జిల్లా న్యాయమూర్తి..

కార్మికులకు వెట్టిచాకిరి నుంచి విముక్తి కల్పించిన జిల్లా న్యాయమూర్తి..

ఇటుక బట్టీల్లో కొన్ని నెలలుగా నిర్బంధంగా వెట్టిచాకిరీ చేస్తున్న కార్మికులకు జిల్లా న్యాయమూర్తి భరతలక్ష్మి విముక్తి కల్పించారు.

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్,

ఇటుక బట్టీల్లో కొన్ని నెలలుగా నిర్బంధంగా వెట్టిచాకిరి చేస్తున్న కార్మికులకు జిల్లా న్యాయమూర్తి భరతలక్ష్మి విముక్తి కల్పించారు. ఈ మేరకు మంగళవారం ఆర్మూర్? నియోజకవర్గంలోని దేగాంలో ఉన్న బట్టీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ వందల సంఖ్యలో ఉన్న వివిధ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చిన కూలీలతో మాట్లాడారు. నిర్బంధంగా పనిచేస్తున్నట్లుగా గుర్తించిన ఆమె జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వారిని సొంతూళ్లకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు.

**రేకుల షెడ్‌లలో.. కనీస సౌకర్యాల్లేకుండా..**

జిల్లా న్యాయమూర్తి భరత లక్ష్మి మాట్లాడుతూ దేగాం పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇటుక బట్టీలను సందర్శించగా ఇక్కడ ఘోరమైన పరిస్థితులు కనిపించాయన్నారు. కొన్ని నెలలుగా కార్మికులను బట్టీల్లోని రేకుల షెడ్?లో ఎలాంటి సౌకర్యాలు లేకుండా చిన్నపిల్లలతో సహా ఉంచుతున్నారన్నారు. వారి దయనీయ పరిస్థితి చూస్తే ఎవరికైనా జాలి కలుగుతుందన్నారు.

**సరైన పనివేళలు లేకుండా..**

బట్టీల్లో పనిచేస్తున్న నిర్బంధ కార్మికులకు సరైన పనివేళలు ఇవ్వకుండా రాత్రింబవళ్లు వారితో పని

(మిగతా 2వ పేజీలో..)

---

### దేశం భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని చూడబోతోంది.. మోదీ విధానాలపై రాహుల్ గాంధీ ఫైర్

- మోదీ విదేశీ పర్యటనలపై విరుచుకుపడ్డ రాహుల్ గాంధీ
- దేశంపై పెద్ద ఆర్థిక తుపాను విరుచుకుపడుతుందని హెచ్చరిక
- ఆర్థిక సంక్షోభం సామాన్యులనే దెబ్బతీస్తుందని వ్యాఖ్య
- అదానీ, అంబానీలు, మోదీ ప్యాలెస్‌లో సురక్షితంగా ఉంటారని విమర్శ

దేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశాల్లో పర్యటిస్తున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. సొంత నియోజకవర్గమైన రాయ్‌బరేలీలో పర్యటించిన ఆయన చురువా హనుమాన్ ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు.



### బండి సంజయ్ రాజీనామా చేయాలనడం సరికాదు: కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి

- బండి సంజయ్‌ని పదవి నుంచి దించాలని సొంత పార్టీ ఎంపీలే ప్రయత్నిస్తున్నారని విమర్శ
- అది మంచి పద్ధతి కాదన్న మల్లు రవి
- కవిత జైలుకు వెళ్ళినప్పుడు కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేశారా అని నిలదీత



## తెలంగాణలో కొత్త పథకం.. ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షలు.. రేపే కేబినెట్ సబ్ కమిటీ భేటీ

**మన దునియా,హైదరాబాద్:మే 19**

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన తర్వాత పలు కొత్త పథకాలను అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజాగా మరో పథకానికి శ్రీకారం చుట్టేందుకు చర్యలు చేపట్టింది.త్వరలోనే రాష్ట్రంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేసేందుకు.. ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ ఏడాది బడ్జెట్ సందర్భంగా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. ఈ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించిన ప్రకటనను

(మిగతా 2వ పేజీలో..)




చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ పథకాన్ని అమలు చేసేందుకు.. మంగళవారం మంత్రివర్గ ఉపసంఘం సమావేశం కానుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### మోదీ తీరుపై నార్వే జర్నలిస్టు అసంతృప్తి... ఘాటుగా సమాధానం ఇచ్చిన విదేశాంగ శాఖ అధికారి

- ప్రధాని మోదీ నార్వే పర్యటనలో చెలరేగిన వివాదం
- ప్రశ్నలు పట్టించుకోకుండా వెళ్లారంటూ మోదీపై జర్నలిస్ట్ విమర్శ
- విదేశాంగ శాఖ బ్రీఫింగ్‌లో భారత ప్రజాస్వామ్యంపై జర్నలిస్ట్ ప్రశ్నలు
- 'కోర్టుకు వెళ్లండి' అంటూ ఘాటుగా బదులిచ్చిన భారత అధికారి
- సోషల్ మీడియాలో వైరల్ అయిన దౌత్యాధికారి సమాధానం

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## బండి సంజయ్ రాజీనామా చేయాలనడం సరికాదు: కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి

(మొదటి పేజీ తరువాయి)

బండి సంజయ్‌ని కేంద్రమంత్రి పదవి నుంచి దించాలని, రాజీనామా చేయించాలని సొంత పార్టీ ఎంపీలే ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మల్లు రవి అన్నారు. కానీ అది మంచి పద్ధతి కాదని అన్నారు. ఆయనను పదవిలో నుంచి దించేస్తే తాము వస్తామని కొందరు భావిస్తున్నారని ఆరోపించారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కుమారుడు బండి భగీరథ్ తప్పు చేస్తే బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేయాలనడం సరికాదని అన్నారు. బండి సంజయ్ తన కుమారుడిని దాచిపెట్టకుండా చట్టానికి లొంగిపోయేలా చేసి బాధ్యతాయుతంగా వ్యవహరించారని కితాబిచ్చారు. మద్యం పాలసీ కేసులో కవిత జైలుకు వెళ్ళినప్పుడు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. ఇలాంటి అంశాల్లో పార్టీలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు. పిల్లలు అన్నాక తప్పు చేస్తారని, కానీ దానిని రాజకీయం చేయడం సరికాదని అన్నారు. బండి సంజయ్ తన కుమారుడిని దాచిపెట్టకుండా సరెండర్ చేశారని గుర్తు చేశారు.

## దేశం భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని చూడబోతోంది.. మోదీ విధానాలపై రాహుల్ గాంధీ ఫైర్

(మొదటి పేజీ తరువాయి)



దేశంలో సంక్షోభ పరిస్థితులు ఉన్నాయని.. ప్రజలను బయటకు వెళ్లొద్దని ప్రధాని పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయనేమో ప్రపంచమంతా చుట్టేస్తున్నారని రాహుల్ ఎద్దేవా చేశారు. ముందుముందు దేశంపై ఒక పెద్ద ఆర్థిక తుపాను విరుచుకుపడబోతోందని రాహుల్ గాంధీ హెచ్చరించారు. "రాబోయే ఆర్థిక సంక్షోభం అదానీ, అంబానీ, మోదీని ఏమీ చేయలేదు. వాళ్లంతా తమ ప్యాలెస్‌లలో భద్రంగా ఉంటారు. కానీ దేశ యువత, సామాన్య ప్రజలు దీనివల్ల తీవ్రంగా దెబ్బతింటారు. ఇంతకుముందెన్నడూ చూడని భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని దేశం చూడబోతోంది. కష్టకాలం ముందుంది. మోదీ ఆర్థిక విధానాలే ఇందుకు కారణం" అని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రధాని మోదీ ఐదు దేశాల దౌత్య పర్యటనలో భాగంగా మంగళవారం రాత్రి ఇటలీ చేరుకోనున్నారు. అంతకుముందే ఆయన యూఏఈ, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే దేశాల పర్యటనలను పూర్తి చేసుకున్నారు. మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా దేశం రానున్న రోజుల్లో తీవ్ర సంక్షోభం ఎదుర్కోనుందని మోదీ ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని సూచించారు. బంగారం కొనొద్దని, ప్రజా రవాణాను వినియోగించుకోవాలని, వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విదేశీ పర్యటనలను వాయిదా వేసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే రాహుల్ తాజాగా ఆయన్ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేశారు.

## మమతా బెనర్జీకి షాక్.. ఉపఎన్నిక బరిలో చేతులెత్తేసిన సొంత పార్టీ నేత జహంగీర్

**ఫాల్తా అసెంబ్లీ రీ-పోలింగ్‌కు మరో రెండ్రోజులు**

**టీఎంసీ అభ్యర్థి జహంగీర్ ఖాన్ పోటీ నుంచి విరమణ**

**భవిష్యత్తులో కూడా ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటన**

**మమత మేనల్లుడు అభిషేక్‌కు జహంగీర్ సన్నిహితుడు**

పశ్చిమ బెంగాల్‌లోని ఫాల్తా అసెంబ్లీ నియోజకవర్గ రీపోలింగ్‌కు కేవలం రెండు రోజుల ముందు అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి, ఎంపీ అభిషేక్ బెనర్జీకి అత్యంత సన్నిహితుడైన జహంగీర్ ఖాన్ మంగళవారం సంచలన ప్రకటన చేశారు. తాను ఈ ఉపఎన్నికలో పోటీ నుంచి వైదొలగుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేయబోనని స్పష్టం చేశారు. మమతా బెనర్జీ మేనల్లుడు ప్రాతినిధ్యం వహిస్తున్న డైమండ్ హార్బర్ లోక్‌సభ పరిధిలోకి వచ్చే ఈ ఫాల్తా నియోజకవర్గ ప్రచారంలో టీఎంసీ అగ్రనేతలు ఎవరూ పెద్దగా పాల్గొనకపోవడం అప్పట్లోనే పలు అనుమానాలకు తావిచ్చింది. ఈ నేపథ్యంలో జహంగీర్ ఎందుకు తప్పుకొన్నారనేది ఆసక్తికరంగా మారింది. కారణాలను మాత్రం ఆయన అధికారికంగా వెల్లడించలేదు. బెంగాల్‌లోని 293 స్థానాల అసెంబ్లీ ఫలితాలు మే 4నే విడుదలయ్యాయి. అయితే ఫాల్తా నియోజకవర్గంలో మాత్రం పోలింగ్‌లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి బటన్ ఉన్నచోట స్టికర్ వేసినట్లుగా ప్రచారం జరిగింది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం విచారణ జరిపి రీపోలింగ్‌కు ఆదేశించింది. ఈ నేపథ్యంలో పోలింగ్‌కు రెండ్రోజుల ముందు టీఎంసీ అభ్యర్థి చేతులెత్తేయడం బెంగాల్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.



# దేగాం గ్రామం లో ఇటుక బట్టీలలో కూలిల కన్నీటి గాథలు





(మొదటి పేజీ తరువాయి)

చేయించుకుంటున్నట్లుగా తెలుస్తోందన్నారు. ఇటుక బట్టిలో 20మంది కార్మికులు పనిచేస్తున్నట్లుగా లైసెన్స్? తీసుకుని వందల సంఖ్యలో పనివాళ్లతో నిర్బంధంగా పనిచేయిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఇక్కడ నిర్బంధంగా పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని ఆమె విచారం వ్యక్తం చేశారు. ఇటుక బట్టీ నిర్వాహకులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇన్నిరోజులుగా వారి పనిచేసిన దానికి డబ్బులు ఇప్పిస్తామన్నారు.

చూస్తే పసిడి వర్ణం…లోన ఘోర విషం!

కార్బైడ్ వేడి మాయకు పసుపు పచ్చని ఆకర్షణం..

కృత్రిమ మామిడి.. ఆరోగ్యానికి డేంజర్!!

ఇదీ మ్యాంగో కల్తీ…ఒక సిత్రం రీల్!!

బహిరంగ మార్కెట్లలో క్రయవిక్రయాలు..

# తెలంగాణలో కొత్త పథకం.. ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షలు.. రేపే కేబినెట్ సబ్ కమిటీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షతన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ చర్చించనుంది. ఈ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతీ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమాను కల్పించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ పథకం అమలుకు సంబంధించి.. మంగళవారం రోజున మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయి.. చర్చించి, దానికి సంబంధించి విధివిధానాలను ఖరారు చేయనున్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం లేదా విపత్తు జరిగి కుటుంబాన్ని నడిపించే.. యజమాని చనిపోతే.. ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడకుండా ఉండేందుకు ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించనుంది. ఈ పథకానికి అర్హుల ఎంపికకు సంబంధించిన విధివిధానాలు, అర్హతలు, నిబంధనలను ఖరారు చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి కేబినెట్ సబ్ కమిటీని నియమించగా.. తాజాగా మంత్రుల బృందం సమావేశమై చర్చించనున్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీ నుంచి ప్రారంభించాలని.. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సందర్భంగా తెలిపింది. ఆ గడువు దగ్గరికి వస్తున్న నేపథ్యంలో ఇప్పుడు కేబినెట్ సబ్ కమిటీ భేటీ కావడం ఆసక్తికరంగా మారింది. ఈ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద రూ.5 లక్షల జీవిత బీమాను తెలంగాణలోని 1.15 కోట్ల కుటుంబాలకు వర్తింపజేస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. ధనిక, పేద అనే తేడా లేకుండా తెలంగాణలోని ప్రతీ ఒక్క కుటుంబానికి ఈ బీమా పథకాన్ని వర్తింపజేస్తామని ప్రకటించారు.




# మోదీ తీరుపై నార్వే జర్నలిస్టు అసంతృప్తి... ఘాటుగా సమాధానం ఇచ్చిన విదేశాంగ శాఖ అధికారి

ప్రధాని నరేంద్ర మోదీ నార్వే పర్యటనలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. భారత ప్రజాస్వామ్యం, మీడియా స్వేచ్ఛపై ప్రశ్నలు లేవనెత్తిన ఓ నార్వేజియన్ జర్నలిస్టుకు, భారత విదేశాంగ శాఖ అధికారి ఘాటుగా సమాధానమిచ్చారు. 'ఏమైనా సమస్యలుంటే కోర్టుకు వెళ్లండి' అంటూ ఆయన ఇచ్చిన జవాబు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఐరోపా పర్యటనలో భాగంగా ఓస్లోలో ప్రధాని మోదీ, నార్వే ప్రధాని జోనాస్ గార్ స్టోర్‌తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నార్వే ప్రధాని ప్రశ్నలకు సమాధానమిచ్చినా, మోదీ మాత్రం ప్రశ్నలను పట్టించుకోకుండా వెళ్లిపోయారు. దీనిపై నార్వేజియన్ జర్నలిస్ట్ హెల్లె లింగ్ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ తన ప్రశ్నను స్వీకరించలేదని ఆమె ఆరోపించారరు. అనంతరం భారత విదేశాంగ శాఖ నిర్వహించిన మీడియా సమావేశంలో అదే జర్నలిస్ట్ పాల్గొన్నారు. భారత ప్రజాస్వామ్యం, మానవ హక్కులు, పత్రికా స్వేచ్ఛ వంటి అంశాలపై ఆమె ప్రశ్నలు సంధించారు. దీంతో ఆమెకు, విదేశాంగ శాఖ కార్యదర్శి (వెస్ట్) సిబి జార్జ్‌కు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. సిబి జార్జ్ తన సమాధానంలో భారత ప్రజాస్వామ్య వ్యవస్థను బలంగా సమర్థించారు. భారత రాజ్యాంగం పౌరులకు ప్రాథమిక హక్కులు కల్పించిందని, న్యాయం కోసం ఆర్టికల్ 32, 226 కింద కోర్టులకు వెళ్లే స్వేచ్ఛ ఉందని స్పష్టం చేశారు. కొంతమంది విదేశీ విమర్శకులు "అజ్ఞాన ఎన్జీవోలు" ఇచ్చే నివేదికలపై ఆధారపడి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఏవైనా సమస్యలుంటే కోర్టును ఆశ్రయించాలని ఆమెకు సూచించారు. జర్నలిస్ట్ పదేపదే అడ్డుతగలడంతో సిబి జార్జ్ కాస్త అసహనానికి గురయ్యారు. ఈ సంభాషణకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా, భారత దౌత్యాధికారి ఇచ్చిన బలమైన సమాధానంపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.



# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు





**ఖానాపూర్ ఆర్సి మన దునియా మే;19.**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, మహానేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతిని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కామ్రేడ్ కొండగుర్ల లింగన్న మాట్లాడుతూ సుందరయ్య జీవితమే త్యాగానికి, నిస్వార్థ సేవకు ప్రతీక అని కొనియాడారు. “సెల్యూట్ సుందరయ్య... రెడ్ సెల్యూట్ చల్లనయ్య... శ్రమజీవుల తండ్రివయ్యా...” అంటూ ఆయన పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. తెల్లటి ఖద్దరు దుస్తుల్లో కనిపించిన సుందరయ్య ఆలోచనలు అగ్నిజ్వాలల వంటివని పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం, విస్తరణ కోసం సుందరయ్య తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో పార్టీ బలోపేతానికి కీలకంగా పనిచేశారని, 1936లో అఖిల భారత కమ్యూనిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టారని గుర్తుచేశారు.ప్రస్తుత కాలంలో డబ్బు, కులం, మతం, కార్పొరేట్ ప్రభావం రాజకీయాలను ప్రభావితం చేస్తున్న వేళ సుందరయ్యలాంటి నాయకుల అవసరం మరింత పెరిగిందన్నారు. రాజకీయాలు సేవ నుంచి వ్యాపారంగా మారుతున్న ఈ సమయంలో యువత సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కుల, మత విద్వేషాలకు అతీతంగా మానవత్వం కోసం నిలబడాలని, సామాజిక న్యాయం కోసం పోరాడటమే సుందరయ్యకు నిజమైన రెడ్ సెల్యూట్ అని అన్నారు. పార్టీ నాయకుడు కామ్రేడ్ పోతు విజయశంకర్ మాట్లాడుతూ సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ చిన్న వయసులోనే సంఘ సంస్కర్తల ప్రభావంతో సామాజిక చైతన్యం పొందారని తెలిపారు. బ్రిటీష్ పాలన ముగియడమే స్వాతంత్ర్యం కాదని, వర్గ దోపిడీ, పేదరికం, అసమానతలు లేని సమాజమే నిజమైన స్వాతంత్ర్యమని విశ్వసించి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు నడిపారని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కూకటి కారుబుచ్చయ్య, అంబటి లక్ష్మణ్, మగ్గిడి జయ, గుడ్ల రాజన్న, ఎస్కే అబ్దుల్లా, వి.చంద్రమౌళి, కోరుట్ల శంకర్, డి.దుర్గయ్య, సువర్ణ, లచ్చవ్వ, అన్నారపు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మ్యాం (గో) మెరుపు....దగా..!!

**మన దునియా,హైదరాబాద్:డెస్క్: మే19**

చూస్తే పసిడి వర్ణం...లోన మాత్రం ఘోర విషం!.. చెట్టు తొడిమ నుండి రాలకముందే...కృత్రిమ రసాయనాలతో పండిన పండు.. మామిడి తీపి వశం అయింది..మాయమై,కార్బైడ్ వేడి మాయకు పసుపు పచ్చని ఆకర్షణీయమైన రంగు...కానీ, ప్రాణాలకు తెచ్చే తీవ్ర భంగం.. సహజ ఎండలో మాగితేనే అమృతం...కల్తీ రసాయనం తింటేనేమో అనర్థం!

**మ్యాంగో...ఒక సిత్రం..**

ఇదీ మామిడి.... ఇలాంటి మ్యాంగో కథ.. ఒక సిత్రం రీల్ నే తలపిస్తుంది .. ఉమ్మడి రంగారెడ్డి పాలమూరు జిల్లాలో ఈ పంట అధికంగా ఉండడంతో దళారులు రైతన్నల పై దృష్టి సారించారు.మాటలతో ప్రలోభ పెట్టి.. డబ్బులను అడ్వాన్స్ గా ఎరా చూపుతూ తీసుకున్న మామిడిని కార్బోహైడ్రేట్ ఇతరత్ర రసాయన పదార్థాలతో మాగపెట్టి మార్కెట్లో బహిరంగ విషం చిమ్ముతున్నారు. ఇలాంటి వ్యాపారంపై దృష్టి పెట్టాల్సిన సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడం విమర్శలకు దారి తీస్తుంది.

**నిర్లక్ష్యం చేస్తే ఆరోగ్యంపై దుష్ప్రభావం**

మామిడి పండ్లు మార్కెట్‌లోకి పోటెత్తుతున్నాయి. ఇప్పుడు వాటి సీజన్ కావడంతో వెల్లువలా వస్తున్నాయి. పండ్లను సహజసిద్ధానికి భిన్నంగా కృత్రిమ పద్ధతుల్లో మాగపెడుతుండడంతో అవి తిన్న జనం రోగాలపాలవుతున్నారు. కొందరు వ్యాపారులు సహజ రుచి, వాసన, నాణ్యత లేకుండా పక్వానికి రాకముందే ‘కాల్షియం-కార్బైడ్’ వంటి రసాయనాలతో మాగపెట్టి విక్రయిస్తున్నారు. దీంతో వినియోగదారులు రోగాల బారిన పడుతున్నారు. సీజన్ల వారిగా నిత్యం తనిఖీలు చేయాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా విక్రయాలు చేపడుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి.

**బహిరంగ మార్కెట్లలో క్రయవిక్రయాలు..**

మామిడి పండ్ల సీజన్ ఆరంభమవడంతో బహిరంగ మార్కెట్లలో క్రయవిక్రయాలు జోరందుకున్నాయి. రంగారెడ్డి జిల్లా తో పాటు మహబూబ్ నగర్ జిల్లాలో మామిడి పంట అధికంగా పండిస్తుంటారు. ఏటా వ్యాపారులు తొందరగా పండేలా మామిడిని ఇథిలిన్‌పౌడర్, కాల్షియం-కార్బైడ్ రసాయనాలతో మాగపెడుతుంటారు. సాధారణంగా కల్షియం-కార్బైడ్‌ను పరిశ్రమలలో లూబ్రికెంట్స్‌గా సుమారు 2000 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత కోసం వాడుతుంటారు.అలాంటి కాల్షియం-కార్బైడ్‌ను పండ్లు మాగబెట్టేందుకు వినియోగిస్తుండటం పెను ప్రమాదకరమేనని ఆరోగ్య నిపులు హెచ్చరిస్తున్నారు. పరిశ్రమలలో ఎక్కువ ఉష్ణోగ్రతల కోసం వాడే రసాయనాలను ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రబావం చూపేలా ఉపయోగించడం సరైంది కాదంటున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి అలాంటి రసాయనాల వాడకాన్ని అరికట్టేలా చర్యలు చేపట్టాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. చూపును ఆకర్షించే రంగులతో కనిపించే వాటిని కొనుగోలు చేసి మోసపోవద్దని ప్రజలకు చెబుతున్నారు.

**సహజ పండ్ల హార్మోన్ లా..?**



మామిడి కాయలను త్వరగా పండించటానికి సాధారణంగా కాల్షియం-కార్బైడ్ అనే రసాయనాన్ని ఉపయోగిస్తారు. ఇది తేమతో చర్య జరిపి ఎసిటిలీన్ వాయువును విడుదల చేస్తుంది. ఇది సహజ పండ్ల హార్మోన్ (ఇథలిన్) లాగా పనిచేసి పండిస్తుంది.తక్కువ కాలం నిల్వ ఉంటుంది. 2, 3 రోజుల్లోనే పండు తొక్కపై మచ్చలు కనిపిస్తాయి.

**(మొదటి పేజీ తరువాయి)**

10-13 శాతం కంటే ఎక్కువ బరువును కోల్పోతుంది. అంతేకాక నీళ్లలో వేస్తే కృత్రిమంగా పండించిన పండ్లు తేలిపోతాయి.

**కృత్రిమంగా పండించిన పండ్లల్లో రుచిలో తేడా...!!**

కృత్రిమంగా పండిన మామిడి పండ్ల రంగు పైకి పచ్చగా.. లోపల తెల్లగా లేదా పాలిపోయినట్లు ఉంటాయి. కృత్రిమంగా పండించిన పండ్లల్లో సహజమైన రుచి, సువాసన కూడా ఉండదు. పుల్లగా ఉండి తక్కువ రుచిని కలిగిస్తుంది.

**ప్రమాదకరం..!.**

ఇథిలీన్‌తో మాగబెడితే పండు ఉంటుంది. తియ్యగా ఉండి మంచి రుచిని కలిగిస్తుంది. ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది. బరువు నష్టం కూడా 7-10 శాతం కంటే తక్కువగా ఉంటుంది.కాల్షియం-కార్బైడ్‌లో ఆర్గానిక్ మరియు ఫాస్ఫరస్ వంటి హానికరమైన పదార్థాలు ఉంటాయి.కాని ఇలాంటి మామిడి డేంజర్..వీటిని తినడం వల్ల వాంతులు, విరేచనాలు, కడుపునొప్పితో దీర్ఘ కాలంలో క్యాన్సర్ వంటి ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశముంది. జీర్ణాశయం, కాలేయం దెబ్బతినడం, మూత్రపిండ నాడీ సంబంధ వ్యాధులు వచ్చే ప్రమాదముందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# పెన్‌పహాడ్‌లో ఘనంగా చౌడమ్మ తల్లి లింగమంతుల స్వామి జాతర

**మన దునియా ప్రతినిధి**



పెన్ పహాడ్ మండల కేంద్రంలో మంగళవారం యాదవ సోదరుల ఆరాధ్యదైవం చౌడమ్మ తల్లి లింగమంతుల స్వామి జాతరకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఈ కార్యక్రమంలో జల్మల్ కుంట గ్రామ సర్పంచ్ భూక్యా జమా నాయక్, ఉపసర్పంచ్ గుండెబోయిన జానయ్య, చౌడమ్మ గుడి చైర్మన్ మొన్న కొములయ్య, మెంత బోయిన లింగరాజు, బోల్క దేవయ్య, మొన్న కృష్ణ, మొల్క సందీప్, వార్డ్ మెంబర్. పోయిన గోపాల్, మొన్న లింగయ్య, మొన్న జానయ్య, మొన్న సైదులు, మొన్న గోపి, గుండెబోయిన గణేష్, బల్క రాము, బోల్క సైదులు, చనగాని రాంబాబు గౌడ్, సైదులు, చౌడయ్య, సునీల్, మార్కెట్ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, పట్టణ ఉపాధ్యక్షులు బైరు నాగరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి మల్లేష్, పిండిగా విజయ్ కుమార్, గార్లపాటి వెంకట్ రెడ్డి, వెన్న ఉపేందర్, రాపర్తి నాగరాజు, NSUI నియోజకవర్గం అధ్యక్షులు బంధం విష్ణు నాని, పట్టణ కాంగ్రెస్ నాయకులు షేక్ రహీం, కోడి కిరణ్, గడ్డం నాగరాజు, నర్సింగ్ కిరణ్, మధు, షేక్ గౌస్ పాషా, పిల్లల నాగరాజు, ప్రదీప్, రాచకొండ శివమణి, లింగ,తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యావనరుల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్లు




**ఖానాపూర్ ఆర్సి మన దునియా మే; 19.**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల విద్యావనరుల కేంద్రాన్ని జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్లు భరత్ కుమార్, సత్తయ్య, కృష్ణమూర్తి, విజయలక్ష్మి గురువారం ఉదయం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థుల ప్రోగ్రెషన్ యాక్టివిటీలను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదును కనీసం 10 శాతం పెంచే విధంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడంతో పాటు విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, రికార్డుల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సెక్టోరియల్ ఆఫీసర్లు తెలిపారు. విద్యార్థుల నమోదు పెంపు కోసం గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్. విజయ్ కుమార్, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ వెంకటేష్, సీఆర్పీలు నీలం శేఖర్, దయాకర్, శివకుమార్, రవి, బుచ్చయ్య మరియు మెసెంజర్ విజయ్ పాల్గొన్నారు.

# LED లైట్ల కాంతితోనే రాత్రి అధిక రోడ్డు ప్రమాదాలు

**నరకంగా మారిన రాత్రి ప్రయాణాలు**

**సగం లైట్ స్టిక్కర్ నిబంధన జాడలేదు**



రాత్రి 7గంటల తరువాత వాహనాలు నడపాలంటే భయమేస్తోంది. ఎదురొచ్చే వాహనాల రాజుణ లైట్స్ వల్ల కళ్లు కనిపించకుండపోతున్నాయి కొత్తగా వచ్చే వాహనాలు కొత్తగా ఎల్ఈడి లైట్స్ తో వస్తున్నాయి. ఆర్టీవో అధికారుల పర్యవేక్షణ కరువు. నియంత్రణ జాడ ఎక్కడ లేదు. గతం లో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలి అన్న నిబంధన ఉండేది.. అసలు ఆ రూల్ వుందో తీసేసారో కూడా తెలియట్లేదు . ఎల్ ఈ డి లైట్ ల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక....కళ్ళు మసకబారి ఏమీ కనపడకుండా పోయి. ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి, కనుక సంబంధిత అధికారులు వాహనాల హెడ్ లైట్స్ ల కు వస్తున్న ఎల్ ఈ డి లైట్స్ గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ కానీ, బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్ ను పునరుద్ధరించాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## గోమతి నగర్ రైలులో దారుణం ఘటన.. యువతిని ముక్కలుగా నరికి పెట్టెలో దాచారు ..!!




**మన దునియా,బీహార్,ఉత్తరప్రదేశ్:మే 19**

బీహార్ నుంచి ఉత్తరప్రదేశ్ వెళ్లే ఒక ఎక్స్‌ప్రెస్ రైలులో అత్యంత దారుణమైన ఘటన వెలుగుచూసింది. ఒక యువతిని కిరాతకంగా హత్య చేసి, ఆమె శరీర భాగాలను ముక్కలుగా నరికి గోనె సంచిలో చుట్టి ఇనుప పెట్టెలో దాచారు. ఈ ఘటన ప్రయాణికులను, రైల్వే సిబ్బందిని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. లఖ్‌నవూ రైల్వే స్టేషన్‌లో వెలుగుచూసిన ఈ ఘోరం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.బీహార్‌లోని ఛప్రా నుంచి గోరఖ్‌పూర్ మీదుగా లఖ్‌నవూ (గోమతి నగర్) వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు లఖ్‌నవూ స్టేషన్‌కు చేరుకుంది. ప్రయాణికులంతా దిగిపోయిన తర్వాత రైల్వే సిబ్బంది 'ఎస్-1' (S-1) స్లీపర్ కోచ్‌లో సాధారణ తనిఖీలు నిర్వహిస్తుండగా, ఒక ఇనుప పెట్టె, ఒక సంచిని గమనించారు. ఎంతసేపటికీ ఆ పెట్టెను తీసుకునేందుకు ఎవరూ రాకపోవడంతో అనుమానం వచ్చిన సిబ్బంది వెంటనే స్టేషన్ మాస్టర్‌ను అప్రమత్తం చేశారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు.లఖ్‌నవూ కమిషనరేట్ నుంచి వచ్చిన ఫోరెన్సిక్ బృందం సమక్షంలో పోలీసులు ఆ ఇనుప పెట్టెను, సంచిని తెరిచి చూడగా అక్కడ ఉన్నవారంతా ఒక్కసారిగా హడలిపోయారు. ఇనుప పెట్టెలోని ఒక ప్లాస్టిక్ కవర్‌లో యువతి మొండెం లభ్యమవగా, పక్కనే ఉన్న వేరొక సంచిలో చేతులు, కాళ్లు విడివిడిగా ప్యాక్ చేసి ఉన్నాయి. అయితే, మృతదేహానికి సంబంధించిన 'తల' మాత్రం అక్కడ లభించలేదు. మృతురాలి వయసు సుమారు 25 నుంచి 30 ఏళ్ల మధ్య ఉంటుందని ఫోరెన్సిక్ నిపుణులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. యువతిని ఎక్కడో దారుణంగా హత్య చేసి, ఆధారాలు లభించకుండా ఉండేందుకే దుండగులు శరీర భాగాలను ముక్కలుగా నరికి.. ఇలా పెట్టెలో, కవర్‌లో ఉంచి రైలులో వదిలేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ అమానుష ఘటనపై కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. మృతురాలు ఎవరు, ఆమెను అంత దారుణంగా చంపిన కిరాతకులు ఎవరు అనే విషయాలను కనుగొనేందుకు ఛప్రా, గోరఖ్‌పూర్, లఖ్‌నవూ స్టేషన్లలోని సీసీటీవీ ఫుటేజీలను నిశితంగా పరిశీలిస్తున్నారు.

## డబ్బు కోసం.. మట్టి తింటున్నారు

**నక్షబాటలను, పాటు కాలువలను ఆక్రమిస్తే సహించం**

**భూ బకాసురుల భరతం పడతాం**

**టాటా కంపెనీకి కేటాయించిన 40 ఎకరాలను పేదలకు పంచాలి**

**టిడిపి పోలీస్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు**


**మన దునియా,నందిగామ:మే19**

ప్రకృతి సిద్ధమైన వనరులకు ఆటంకం కలిగిస్తే మానవ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు అన్నారు. మంగళవారం నందిగామ మండలం మొదల్లగూడెంలోని సర్వేనెంబర్ 292 భూముల్లో ఆక్రమణకు గురైన నీటి పరివాహ ప్రదేశాలను పరిశీలించారు. సర్కారు భూములను చౌకగా తీసుకొని న క్షబాటులను,కాలువలను, కుంటలను ధ్వంసం చేస్తే రాబోయే రోజుల్లో భారీ వరద విపత్తుకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. గతంలో టిడిపి హయాంలో పాటు కాలువలు, చెక్ డ్యాములు నిర్మించిందని, జన్మభూమి, ప్రజల వద్దకు పాలన వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు లబ్ధి చేకూర్చిందన్నారు. ప్రకృతి సిద్ధంగా వచ్చే నీటి పరివాహక ప్రదేశంలో కళాశాలను నిర్మించి వరద నీటిని పక్కదారి మళ్లించిన వారిపై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాల నిర్మాణం పేరుతో ప్రభుత్వ భూముల్లోని మట్టిని తీసి వ్యాపారం చేయడం సిగ్గుచేటు అన్నారు. మొదల్లగూడలో వంతెన వద్ద వరద నీరు రాకుండా వేసిన సిమెంటు పలకలను తొలగించే లా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఇఇ చంద్ర ప్రకాష్ కు సూచించారు. సింబాసిస్ ఇచ్చిన 40 ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట మామిడిపల్లి శ్రీకాంత్ రెడ్డి, గడ్డం జంగయ్య, చీకుర్తి సుదర్శన్, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.



# ఆంజనేయ స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో కళకళలాడాలి





**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**గోవులబండ తండాలో హనుమాన్ దేవాలయ నాల్గవ వార్షికోత్సవం**

**ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**మన దునియా,చింతకుంట తండా:మే19**

జిల్లెడ్ చౌదరిగూడ మండలం చింతకుంట తండా గ్రామపంచాయతీలోని గోవుల బండ తండా గ్రామంలో హనుమాన్ దేవాలయ నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలందరూ సుఖశాంతులతో కళకళలాడాలని,వార్షికోత్సవ వేడుకలు భక్తి భావాన్ని పెంపొందించి,అందరికీ ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దేవిరామ్ చరణ్ నాయక్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ,మల్కంపహడ్ సర్పంచి రవీందర్ నాయక్,గుంజల్ పహాడ్ సర్పంచ్ వెంకటయ్య,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,పెద్ద ఎలకిచర్ల సర్పంచ్ సోనీ శేఖర్,మాజీ సర్పంచుల సంఘమ్ ప్రెసిడెంట్ బాబురావు,మాజీ బీఆర్ఎస్ పార్టీ మండల పఅధ్యక్షులు నర్సింగ్ రావు,పెద్దఎల్కిచర్ల ఉపసర్పంచ్ బాలరాజ్,తుమల పల్లి ఉపసర్పంచ్ చంద్రశేఖర్,చింతకుంట తండా మాజీ సర్పంచ హరినాయక్,జాకారం మాజీ సర్పంచ్ శ్రీశైలం,నాయకులు మోహన్ రెడ్డి,రమేష్ నాయక్,జాకారం వెంకన్న,శేరి శ్రీనివాస్ రెడ్డి,ఎదిర నర్సిములు,దశరథం,వినోద్, ప్రవీణ్,మాన్య నాయక్,వినోద్ నాయక్,చందర్ నాయక్,వెంకట్ నాయక్,పరశురామ్ నాయక్,గోపాల్ నాయక్,కిషన్ నాయక్,పెంట్య నాయక్, గోవింద్ నాయక్,శంకర్ నాయక్,గుండ్య నాయక్, శ్రీకాంత్ నాయక్,చందర్ నాయక్,విఠల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# గిర్నిబావిలో ఘోర రోడ్డు ప్రమాదం..

**మృత్యు శకటంగా మారిన ఇసుక లారీ..**

**వరంగల్ జిల్లా, గిర్నిబావి ప్రాంతంలో ఈ రోజు తెల్లవారు జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం విషాదాన్ని మిగిల్చింది.**

**అతివేగంగా దూసుకొచ్చిన ఇసుక లారీ ఢీకొనడంతో కాశిబుగ్గకు చెందిన యువకుడు మృతి చెందాడు.**


**మన దునియా,కాశీబుగ్గ, నర్సంపేట మే19**




వరంగల్ కాశిబుగ్గ 20వ డివిజన్ పద్మానగర్‌కు చెందిన వెల్దండి వరుణ్ ఈరోజు తెల్లవారుజామున సుమారు 3:40 గంటల సమయంలో కారులో వరంగల్ నుంచి నర్సంపేట వైపు వెళ్తుండగా, గిర్నిబావి ప్రాంతంలో వేగంగా వచ్చిన ఇసుక లారీ అతని కారును బలంగా ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో వరుణ్ తీవ్రంగా గాయపడగా, వెంటనే ఎంజిఎం ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే మార్గమధ్యలోనే అతను మృతిచెందినట్లు తెలిసింది. వరుణ్ మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. భార్య నిఖిత(28), కుమారుడు హైత్విక్(8), కూతురు ఆహనా(6) కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనతో కాశిబుగ్గ పద్మానగర్ ప్రాంతం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది.ఇటీవల రాత్రివేళల్లో నగరంలో భారీ వాహనాలు అతివేగంగా సంచరిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇసుక లారీలు నియంత్రణ లేకుండా దూసుకెళ్తుండటో ప్రాణాలు బలవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.



# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే



శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ పండు శరీరానికి అవసరమైన ఎనర్జీ అందించే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను వెలుపలికి పంపడంలో సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి అవకాడో ఉపయోగపడుతుంది. ఆస్పరాగస్‌లో ఫైబర్, ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

# ఫ్రెండ్లీ పోలీసింగ్?పై అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి : సీపీ సాయిచైతన్య






**ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్? అందించడం**

**నిజామాబాద్ జిల్లా నగరంలోని ఐదవ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీలిసిపి సాయి చైతన్య**

**ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా**

ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్? అందించడంపై అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఐదో పోలీస్?స్టేషన్?ను మంగళవారం సీపీ తనిఖీ చేశారు.

**స్టేషన్‌లో విభాగాల పరిశీలన..**

స్టేషన్‌లో అన్ని విభాగాలను సీపీ సాయిచైతన్య క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్?లో సిబ్బందికి అందుబాటులో ఉన్న కిట్ ఆర్టికల్స్, భద్రతా పరికరాలు, ఆయుధాల నిర్వహణ, రికార్డుల సంరక్షణ తదితర అంశాలను పరిశీలించి వాటి నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం రిసెప్షన్ సెంటర్‌ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న రిజిస్టర్లు, ఫిర్యాదుల నమోదు విధానం, ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడిని గౌరవంతో స్వాగతించి, వారి సమస్యలను ఓర్పుతో విని వెంటనే స్పందించే విధంగా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు.

**రికార్డుల తనిఖీ..**

పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న అన్ని రకాల రికార్డులను పరిశీలించిన కమిషనర్.. కేసుల నమోదు, పెండింగ్ కేసుల దర్యాప్తు, బీట్ డ్యూటీ వ్యవస్థ, రౌడీషీటర్లు, నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై పర్యవేక్షణ వంటి అంశాలను తనిఖీ చేశారు. కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.స్టేషన్‌లో అమలవుతున్న 5--ఎస్ విధానం అమలు తీరును సమీక్షించి, ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడంలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మహిళలు, వృద్ధులు, అత్యవసర సాయం కోసం వచ్చే ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని స్పందించాలని తెలిపారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల డిజిటల్ నిర్వహణ, సిబ్బంది హాజరు, డ్యూటీ విధానాలు తదితర అంశాలపై కూడా పోలీస్ కమిషనర్ ఆరా తీశారు.

**హెడ్ క్వార్టర్స్?లో అందుబాటులో ఉండాలి..**

అనంతరం సిబ్బందిని ఉద్దేశించి సీపీ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది 24గంటలు హెడ్ క్వార్టర్స్?లో అందుబాటులో ఉండాలన్నారు. దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని, సిబ్బంది ప్రతి ఆర్నెళ్లకు ఒకసారి తమ హెల్త్ చెకప్ చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్?ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. తనిఖీలో ఏసీపీ ప్రకాష్ యాదవ్, నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, సీసీఆర్?బీ ఇన్?స్పెక్టర్? అంజయ్య, ఐదో టౌన్? ఎస్సై గంగాధర్ , ఎస్సై--2 లక్ష్మయ్య పోలీస్ సిబ్బంది

# ప్రైవేటు స్కూల్ బస్సు సీజ్





**శుభ కార్యాలకు ప్రైవేటు బస్సులు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.**

**ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా :**


నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం వన్నెల్ నుండి కొత్తపల్లి వెళ్తున్న ప్రైవేటు స్కూల్ బస్ దేగం క్రాస్ రోడ్డు వద్ద ఆర్టీవో ఏ ఎం బి ఐ మహేష్, బస్సులో శుభకార్యాలకు వెళ్ళద్దు అని ఆదేశాలు స్పష్టంగా ఉన్న ప్రైవేటు స్కూల్ యాజమాన్యం శుభకార్యలకు వెళ్లడంతో అటుగా వెళుతున్న ఆర్టీవో అధికారులు బస్సులు పట్టుకొని 70,000 రూపాయలు ఫైన్ వేసినట్లు అధికారులు తెలిపారు. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకు నియమ నిబంధనలు పాటించాలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో స్పష్టంగా ఇచ్చినప్పటికీ కొన్ని విద్యాసంస్థలు పెళ్లిళ్లకు శుభకార్యాలకు తీసుకెళ్తున్నారు మళ్ళీ ఎవరైనా తీసుకెళ్లిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎల్ లినో ప్రభావంతో లోటు వర్షపాతం


**నైరుతి రుతుపవనాలపై ఎల్ నినో ప్రభావం!**

**సాధారణ వర్షం కంటే తక్కువగా 92 శాతం నమోదయ్యే అవకాశం .**

**తూర్పు గాలులతో ఉత్తరాంధ్రకు డోకా లేదు .**



భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం. ముఖ్యంగా రైతాంగం నైరుతి రుతుపవనాలు, ఈశాన్య రుతుపవనాల వర్షాలపై ఆధారపడి పంటలు వేస్తారు. అయితే ఈ పరిస్థితికి భిన్నంగా వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం 2026 సంవత్సరంలో ఎల్ నినో ప్రభావంతో తక్కువ వర్షాలు పడనున్నాయి.ఏడాది మొత్తం సగటున వర్షపాతం కంటే లోటుతో 92 నుంచి 94 శాతం లోపే ఉంటుందని వాతావరణ అధ్యయన సంస్థల అంచనా . పసిఫిక్ మహాసముద్రంలో మధ్య-తూర్పు భాగంలో సముద్రపు నీరు పై భాగంలో సాధారణం కంటే ఎక్కువ వేడెక్కడం నమోదయింది. అన్ని సముద్రాలు కన్నా పసిఫిక్ మహాసముద్రం చాలా పెద్దది. భూమధ్య రేఖకు 30 డిగ్రీల పై భాగంలో ఏర్పడేటువంటి పరస్పర చర్యలు ఇతర సముద్రాలపై ప్రభావం ఉంటుంది. తూర్పు దిశ నుండి పడమటి దిశగా గాలివాటం ఉంటుంది. గాలులు బలహీనమైనప్పుడు, గాలి దిశ మార్చుకుంటుంది. హిందూ సముద్రంలో అధిక పీఠం ఉంటుంది. అధిక పీడనం నుంచి అల్పపీడనం కలిగినటువంటి ప్రాంతాల్లో అధిక వర్షపాతానికి అవకాశం ఉంటుంది. అల్పపీడనం బలహీన పడితే వేడి తగ్గి ఎలినో అధిక పీడనాన్ని ఎక్కువ ఆకర్షిస్తుంది. దీంతో ఎల్ నినో ప్రభావంతో ఎక్కువ ప్రతికూల పరిస్థితులు నెలకొంటాయి . ప్రపంచంలో ఏ దేశానికి లేని విధంగా భారతదేశానికి ప్రకృతి సహజసిద్ధంగా నీటికి వరంలా ఉండే నైరుతి , ఈశాన్య రుతుపవనాలు ఎల్ లినో దెబ్బకు బలహీనపడే అవకాశా లు ఉన్నాయి. 2026 ఏడాది నైరుతి రుతుపవనాల రాక సందర్భంలోనే ఎల్ లినో ప్రభావం సమాంతరంగా కొనసాగుతుంది. మే మాసం నుంచి జూలై మాసం మధ్య లో ఎలినో ప్రభావం ప్రారంభమైనప్పటికీ, ఏడాది చివరి నాటికి ఎల్ లినో బలంగా ఒక దశలో సూపర్ ఎల్ లినోగా ( మరింత బలంగా) మారే అవకాశాలు దాదాపు 66 శాతం స్పష్టంగా ఉన్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల ఉష్ణోగ్రతలు 0.5 శాతం అధికంగా నమోదవుతున్నాయి. 1950 నుండి ఇప్పటివరకు గడిచిన 76 సంవత్సరాల కాలంలో దాదాపు 16 సార్లు ఎల్ లినో ప్రభావం నమోదైనప్పటికీ తొమ్మిది సార్లు మాత్రమే ప్రతికూల పరిస్థితి ప్రభావాలు చూపింది. 2009 లో బలహీనమైన ఎల్ లినో ప్రభావం ఉన్నప్పటికీ ఆ ఏడాది సాధారణ వర్షపాతం కంటే తక్కువగా 78.2 శాతం వర్షపాతం నమోదైంది. దాదాపు 37 సంవత్సరాల లో అతి తక్కువగా ఆ ఏడాది వర్షం నమోదు అయింది. 2026లో ఎల్ లినో ప్రభావం బలంగా ఉండే అవకాశం ఎక్కువగా ఉంది . దేశంలో లోటు వర్షపాతం ఉత్తర, మధ్య, పశ్చిమ భారత ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుంది. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, మధ్యప్రదేశ్,ఇండోర్, గ్వాలియర్, గుజరాత్, మహారాష్ట్రలో సాధారణ కంటే అతి తక్కువ వర్షాలు నమోదు అవుతాయి. ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం రాయలసీమ ప్రాంతంలో కొంత లోటు వర్షపాతం ఉన్నప్పటికీ, కోస్తాంధ్ర,ఉత్తరాంధ్రకు తూర్పు గాలుల ప్రభావంతో లోటు వర్షం లేకుండా, సాధారణ వర్షాలు కంటే అధికంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఇప్పటికే అండమాన్ లో ప్రవేశించాయి. ఈసారి అతి త్వరగా ఈ నెల 26న దేశంలో కేరళ రాష్ట్రాన్ని సాధారణం కంటే వారం ముందుగా... వరుసగా మూడవ ఏడాది కూడా ముందస్తుగానే నైరుతి రుతుపవనాల ఆగమనం జరుగుతోంది.దేశంలో దాదాపు 50% పైగా రైతాంగం వర్షాధారిత వ్యవసాయశీ పై ఆధారపడతారు. రైతులు ఈ ఏడాది ఎల్ లినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని నీరు ఎక్కువ అవసరమయ్యే పంటలు వేయకపోవడం మంచిది. ఖరీఫ్ సీజన్లో వేసే పంటలు వరి,పత్తి,పప్పు ధాన్యాలు వేయడం వలన దిగుబడి తగ్గుదలకు అవకాశం ఉంది. “ ఉత్తరాంధ్రలో వర్షానికి డోకా లేదు ఈ ఏడాది ఎల్ లినో ప్రతికూల ప్రభావంతో దేశంలో రాష్ట్రంలో వర్షాలు పరిస్థితి ఎలా ఉన్నా, తూర్పు గాలుల పుణ్యమా అని ఉత్తరాంధ్రలో సాధారణ వర్షాల కంటే ఒక మోస్తారు ఎక్కువ వర్షాలు నమోదుకు అవకాశాలున్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.ముఖ్యంగా బంగాళాఖాతంలో అల్పపీడనాలు నైరుతి రుతుపవనాల సమయంలో ఏర్పడడం వల్ల వాయుగుండం నేరుగా ఉత్తరాంధ్ర తీరం తాకే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఉత్తరాంధ్రలో మెండుగా వర్షానికి అవకాశం ఉంది. జూలై నుంచి సెప్టెంబర్ వరకు కొన్నిచోట్ల భారీ వర్షాలు కూడా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. చరిత్రలో 2015 నాటి సూపర్ ఏలినో ప్రభావం తో తీవ్ర లోటు వర్షం దేశంలో నమోదైనప్పటికీ , ఆనాడు తూర్పు గాలుల పుణ్యమా అని ఉత్తరాంధ్రలో లోటు లేకుండా సాధారణ వర్షాలే నమోదు కాబడింది. ఉత్తరాంధ్రలో జూన్ మొదటి వారం తర్వాత రెండో వారం లోపల నైరుతి రుతుపవనాలు ప్రభావంతో ఓ మోస్తరు వర్షాలు ప్రారంమవుతాయి. జూలై నుండి అల్పపీడనాలు,వాయుగుండం ప్రభావంతో ఈఏడాది సాధారణంగా అంటే ఎక్కువ భారీ వర్షాలకు సూచనలు ఉన్నాయి. ఉత్తరాంధ్రలో సగటున 1100 మిల్లీమీటర్ల వర్షం నమోదు కావాల్సి ఉంది. సాధారణంగా అదనంగా వర్షాలు పడం వల్ల 1200 మిల్లీమీటర్లుగా నమోదు కాబడి, నీటికి లోటు లేని పరిస్థితి ఉంటుంది. జూన్ 15వ తేదీ తర్వాత ఉత్తరాంధ్రలో నాట్లు వేయడం మంచిదని నిపుణులు అంటున్నారు. లోతట్టు ప్రాంతాల్లో తక్కువ కాలంలో దిగుబడి ఇచ్చే పంటలు మంచిదని, మెట్ట ప్రాంతాల్లో చెరుకు, పసుపు మొక్కజొన్న పంటలకు ఎలాంటి ఇబ్బంది ఉండకపోవచ్చని తెలిపారు. ఉత్తరాంధ్ర రైతాంగానికి ఖరీఫ్ సీజన్లో నీటికి ఇబ్బంది ఉండకపోవచ్చు కానీ, రబీ సీజన్లో తేమ శాతం తగ్గి పంటలు దిగుబడి తక్కువ నమోదు అయ్యే అవకాశం ఉంది. ఏదేమైనా ఎలినో ప్రభావంతో ఈ ఏడాదికి ఉత్తరాంధ్రలో కరువు ఏర్పడే అవకాశాలు లేవు.




డా. ఎం. ఆర్. ఎన్. వర్మ, సీనియర్ జర్నలిస్ట్, విశాఖపట్నం

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## ఇదేందయ్య రాములా...మరీ ఇంత దారుణమా...న్యాయం కోసం వెళ్లిన వివాహితను గర్భవతిని చేసిన ఖమ్మం సీఐ

**భర్తపై ఫిర్యాదుకు వచ్చిన మహిళను లోబర్చుకున్న సీఐ రాజు నాయక్**
**పెళ్లి పేరుతో గర్భవతిని చేసి, బలవంతంగా అబార్షన్ చేయించిన వైనం**
**బాధితురాలి ఫిర్యాదుతో సీఐపై కేసు నమోదు, ముందస్తు బెయిల్**
**విచారణలో ఆరోపణలు నిజమేనని తేలడంతో డీజీపీ ఆఫీస్‌కు అటాచ్**




**మన దునియా,ఖమ్మం:మే19**

2023లో ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్‌లో రాజు నాయక్ సీఐగా ఉండగా ఓ మహిళ తన భర్త వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు నుంచి ఫోన్ నంబర్ తీసుకున్న సీఐ, న్యాయం చేస్తానని నమ్మించి తరచూ ఫోన్లు, మెసేజ్‌లు చేయడం ప్రారంభించాడు. అనంతరం పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి ఆమెను లోబర్చుకున్నాడు. ఈ క్రమంలో బాధితురాలు గర్భం దాల్చడంతో తనను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసింది. అయితే, సీఐ ఆమెకు బలవంతంగా కొన్ని ట్యాబ్లెట్లు మింగించడంతో గర్భస్రావం అయిందని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. ఆ తర్వాత కూడా పెళ్లి విషయాన్ని దాటవేస్తుండటంతో విసిగిపోయిన ఆమె ఈ నెల 7న ఖమ్మం టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.కేసు నమోదు కావడంతో సీఐ రాజు నాయక్ పరారీలోకి వెళ్లి, ఇటీవల ముందస్తు బెయిల్ పొందినట్లు సమాచారం. మరోవైపు, ఈ ఘటనపై జరిగిన అంతర్గత విచారణలో సీఐ వేధింపులకు పాల్పడినట్లు తేలడంతో ఉన్నతాధికారులు అతడిని డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. బాధితురాలికి ఇటీవలే ఆమె భర్త నుంచి కోర్టు ద్వారా విడాకులు మంజూరయ్యాయి. ఆమెకు విడాకులు ఇప్పించేందుకు సీఐ రాజు నాయక్ ఆమె భర్తపై ఒత్తిడి తెచ్చినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి.

## ముదిరాజ్ ల రిజర్వేషన్ కు అడ్డుపడడం సరికాదు..

**బిమెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్**



**మన దునియా,హైదరాబాద్:మే 19**

ముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఏ మార్చే క్రమంలో కొన్ని ఇతర బీసీ ఏ కుల సంఘాలు ముదిరాజ్ ల రిజర్వేషన్ ను అడ్డుకోవడం సరైనది కాదని మంగళవారం నాడు ములుగు జిల్లా కేంద్రంలో మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. కామారెడ్డి బీసీ డిక్లరేషన్,ఎన్నికల మేనిఫెస్టోలో లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఏ కు మార్చడానికి సుముఖంగా ఉందని, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఈ విషయమై ముదిరాజ్ ఐక్య సంఘాల నాయకులు కలిసి విన్నవించగా సుముఖత వ్యక్తం చేసారని, ఇలాంటి సందర్భంలో బీసీ ఏ లో ఉన్న కుల సంఘాలు ముదిరాజ్ ల రిజర్వేషన్ కు అడ్డుకట్ట వేయడానికి మీటింగ్ లు పెట్టడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్,జిల్లా ఉపాధ్యక్షులు భూమ నరేష్ ముదిరాజ్, వెంకటాపూర్ మండల మెపా నాయకులు మేకల రమేష్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# కొలెస్ట్రాల్ ఉన్న వారు నెయ్యి తినవచ్చా..?

నెయ్యి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. నెయ్యిలో పోషకాలతో పాటు ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో అనేక విటమిన్లు, కాల్షియం, పొటాషియం ఉన్నాయి. ఇది కాకుండా, నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉన్నాయి. నెయ్యి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. నెయ్యిలో పోషకాలతో పాటు ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో అనేక విటమిన్లు, కాల్షియం, పొటాషియం ఉన్నాయి. ఇది కాకుండా, నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉన్నాయి. శరీరానికి శక్తి రావాలంటే నెయ్యి తినాలని నిపుణులు చెబుతున్నారు. నెయ్యి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. చర్మం, జుట్టు సమస్యలను కూడా నయం చేస్తుంది. నెయ్యి పోషకాలకు పవర్ హౌస్‌గా పేర్కొంటారు. శరీరానికి ఎంతో అవసరమైన విటమిన్-ఎ, విటమిన్-ఇ, విటమిన్-బి విటమిన్ కే తోపాటు విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి.. అంతేకాకుండా.. ఒమేగా -3, ఒమేగా-6 వంటి ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, లినోలిక్, బ్యుటిరిక్ యాసిడ్స్ వంటి పోషకాలు ఉన్నాయి. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, ప్రస్తుత కాలంలో కొలెస్ట్రాల్‌తోపాటు ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు నెయ్యిని తినవచ్చా.. లేదా..? తింటే ఏమవుతుంది..? ఒకవేళ తింటే ఎంత తినాలి.. అనే ప్రశ్నలు సాధారణంగా ప్రతి ఒక్కరినీ వెంటాడుతున్నాయి. ఆయుర్వేదంలో ఔషధ వినియోగం: నెయ్యిలోని పోషకాలు, విశిష్ట లక్షణాల కారణంగా ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తారు. నెయ్యి శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతూ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు..కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు కూడా నెయ్యి తినవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.. అయితే.. రోజుకు కేవలం 2 నుంచి 3 స్పూన్లు నెయ్యి మాత్రమే తీసుకోవడం మంచిది.. అంతకు మించి నెయ్యి తీసుకోకూడదని పేర్కొంటున్నారు.కాబట్టి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగకుండా జాగ్రత్తపడాలి. చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు.. కొలెస్ట్రాల్ ఉన్నవారు ముందుగా వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుని.. వారి సూచనల ప్రకారం.. నెయ్యిని తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.




## వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు

వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్త్రంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్థాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్పరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది.వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.



## ఒత్తిడిని తగ్గించుకోవాలంటే ఏం చేయాలో తెలుసా?

ఈ రోజుల్లో ఉద్యోగ రీత్యా లేదా ప్రేమ, డబ్బు లేదా ఫ్యామిలీ పరంగా ఏదయినా కారణం చేత చాలామంది టెన్షన్ లేదా ఒత్తిడికి గురవుతారు. దీని వలన మన మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతి చిన్న దానికి ఎక్కువగా ఆలోచించడం వలన కూడా టెన్షన్, ఒత్తిడి వంటివి పెరుగుతాయి. మనం ఇతరులతో ఎలా మాట్లాడాలి వారు మనకు ఎలా స్పందిస్తారో ముందుగా ఊహించుకొని మనం అనుకున్న అంచానాలు రీచ్ అవ్వకపోయినా ఒత్తిడికి గురవుతారు. కాబట్టి మనం ప్రతి విషయంలో ఎలా జరిగిన దానిని స్వీకరించగలగాలి అంతేగాని దాని గురించి ఆలోచిస్తూ ఉండకూడదు. మన మూడ్ సరిగ్గా లేకపోయిన ఆ సమయంలో మనం తీసుకునే నిర్ణయాలు చెడుగా ఉంటాయి. దీని వలన మనం అవతలివారిలో నెగిటివిటీ ని పెంచిన వారమవుతాము. తరువాత మనం వారు మన గురించి ఏమి ఆలోచిస్తున్నారో అని అనుకుంటూ ఉంటాము ఇలా ఆలోచనలతో ఒత్తిడికి గురవుతాము. కాబట్టి మన మూడ్ బాగోలేనప్పుడు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడమే మంచిది. లావుగా ఉన్నామని లేదా సన్నగా ఉన్నామని లేదా ఏదయినా మానసిక, శారీరక సమస్య వచ్చినా కొందరు చాలా బాధపడుతుంటారు. అంతే కానీ సమస్యకు పరిష్కారం వెతకరు. కాబట్టి మనం ఏదయినా సమస్య వచ్చినప్పుడు బాధపడకుండా దానికి పరిష్కారం వెతకాలి. ఈ మధ్య చాలామంది దానిలోనే సినిమాలు, సీరియళ్లు, షోస్ చూస్తున్నారు కాబట్టి దీని వలన మనం ఎక్కువ సమయం స్క్రీన్ మీద గడుపుతున్నారు. దీని వలన మెంటల్ హెల్త్ ఇష్యూస్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మనం లో సినిమాలు, సిరీస్ లు చూసేటప్పుడు మద్యమద్యలో బ్రేక్ ఇస్తూ ఉండాలి దాని వలన మన ఆరోగ్యానికి మంచిది. ఒత్తిడి వలన మనకు గుండె సమస్యలు, ఆస్తమా, హైపర్ టెన్షన్, జుట్టు రాలడం వంటి సమస్యలు వస్తాయి. ఒత్తిడిని, టెన్షన్ ను తగ్గించుకోవడానికి మనం మొదట ఎక్కువగా ఆలోచించడం తగ్గించు కోవాలి. ఇంకా యోగా, ధ్యానం వంటివి చేస్తూ ఉండాలి. వీటి వలన రిలీఫ్ గా ఉంటుంది.



# లక్నోతో మ్యాచ్... రాజస్థాన్ రాయల్స్‌కు అగ్నిపరీక్ష.. టాస్ గెలిచిన జైస్వాల్



### లక్నోతో కీలక మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న రాజస్థాన్

### ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే ఈ మ్యాచ్‌లో రాయల్స్‌కు విజయం తప్పనిసరి

### గాయం కారణంగా రియాన్ పరాగ్ దూరం, కెప్టెన్‌గా యశస్వి జైస్వాల్

### వరుసగా మూడు మ్యాచ్‌లలో ఓటమితో ఒత్తిడిలో రాజస్థాన్ రాయల్స్

ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన లక్నో సూపర్ జెయింట్స్

ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ముందడుగు వేసింది. మంగళవారం జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరుగుతున్న లీగ్ మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ఇప్పటికే మూడు జట్లు ప్లేఆఫ్స్ బెర్తులు ఖరారు చేసుకోగా, చివరి స్థానం కోసం ఐదు జట్ల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. ఈ సీజన్‌ను అద్భుతంగా ఆరంభించిన రాజస్థాన్, తొలి నాలుగు మ్యాచ్‌లలో గెలిచి ఆ తర్వాత తడబడింది. గత ఎనిమిది మ్యాచ్‌లలో కేవలం రెండు విజయాలు మాత్రమే నమోదు చేసి, వరుసగా మూడు ఓటములతో తీవ్ర ఒత్తిడిలో ఉంది. సొంత మైదానమైన జైపూర్‌లో ఈ సీజన్‌లో ఆడిన మూడు మ్యాచ్‌లలోనూ ఓటమి చవిచూడటం ఆ జట్టును మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ఈ మ్యాచ్‌లో ఓడితే రాజస్థాన్ ప్లేఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టంగా మారతాయి. మరోవైపు, ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన లక్నో ఎలాంటి ఒత్తిడి లేకుండా బరిలోకి దిగుతోంది. గత మ్యాచ్‌లో చెన్నైపై విజయం సాధించి ఆత్మవిశ్వాసంతో ఉన్న లక్నో, ఈ మ్యాచ్‌లో గెలిచి రాజస్థాన్ అవకాశాలను దెబ్బతీయాలని చూస్తోంది. టాస్ గెలిచిన అనంతరం రాజస్థాన్ తాత్కాలిక కెప్టెన్ యశస్వి జైస్వాల్ మాట్లాడుతూ, "పిచ్ బాగుంది. రెండో ఇన్నింగ్స్‌లో మంచు ప్రభావం ఉంటుందని భావించి బౌలింగ్ ఎంచుకున్నాం. రియాన్ పరాగ్ గాయం కారణంగా ఆడటం లేదు. జట్టులో మూడు మార్పులు చేశాం," అని తెలిపారు. లక్నో కెప్టెన్ రిషభ్ పంత్ మాట్లాడుతూ, తాము అభిమానుల కోసం ఆడుతున్నామని, జట్టుగా తమ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ప్రయత్నిస్తామని చెప్పారు. రాజస్థాన్ రాయల్స్: యశస్వి జైస్వాల్ (కెప్టెన్), ల్హువాన్-డ్రే ప్రిటోరియస్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), డొనొవన్ ఫెరీరా, శుభమ్ దూబే, దసున్ షనక, జోఫ్రా ఆర్చర్, సందీప్ శర్మ, సుశాంత్ మిశ్రా, బ్రిజేశ్ శర్మ, యశ్ రాజ్ పూంజా. లక్నో సూపర్ జెయింట్స్: మిచెల్ మార్ష్, జోష్ ఇంగ్లిస్, నికోలస్ పూరన్, ఆయుష్ బదోని, రిషభ్ పంత్ (కెప్టెన్ ఌ వికెట్ కీపర్), అబ్దుల్ సమద్, షాబాజ్ అహ్మద్, మోసిన్ ఖాన్, మయాంక్ యాదవ్, ఆకాశ్ సింగ్, ప్రిన్స్ యాదవ్.

# భారత్‌లో బీబీఎల్ మ్యాచ్‌లు.. క్రికెట్ లవర్స్ కు పండగే!

### చెన్నైలో బిగ్ బాష్ లీగ్ మ్యాచ్ నిర్వహణకు సన్నాహాలు

### డిసెంబర్‌లో మ్యాచ్ జరిగే అవకాశం ఉన్నట్టు సమాచారం

### బీసీసీఐ, క్రికెట్ ఆస్ట్రేలియా, టీఎన్‌సీఏ మధ్య చర్చలు

### చెపాక్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించిన ఆస్ట్రేలియా ప్రతినిధులు

### భారత్-ఆస్ట్రేలియా క్రీడా సంబంధాల్లో భాగంగా ఈ కార్యక్రమం

ఆస్ట్రేలియాకు చెందిన ప్రఖ్యాత టీ20 లీగ్, బిగ్ బాష్ లీగ్ (బీబీఎల్) మ్యాచ్‌ను భారత్‌లో నిర్వహించేందుకు సన్నాహాలు వేగవంతమయ్యాయి. ఈ ఏడాది డిసెంబర్‌లో చెన్నైలోని ఎంఏ చిదంబరం (చెపాక్) స్టేడియంలో బీబీఎల్ 2026-27 సీజన్‌కు చెందిన ఒక మ్యాచ్‌ను నిర్వహించే ప్రతిపాదనపై బీసీసీఐ, క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ), తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ (టీఎన్‌సీఏ) మధ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయి. ఈ మూడు సంస్థల మధ్య అధికారిక ఒప్పందం ఇంకా ఖరారు కానప్పటికీ, మిగిలిన ప్రక్రియలన్నీ కేవలం పరిపాలనాపరమైనవేనని సంబంధిత అధికారులు భావిస్తున్నారు. భారత్, ఆస్ట్రేలియా ప్రభుత్వాల మధ్య క్రీడా సహకార కార్యక్రమాల్లో భాగంగా ఈ ప్రతిపాదనకు ఇరు దేశాల ప్రభుత్వాల మద్దతు ఉన్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు 'క్రిక్‌బజ్' ఒక కథనాన్ని ప్రచురించింది. క్రిక్‌బజ్ కథనం ప్రకారం, ఇటీవల క్రికెట్ ఆస్ట్రేలియా, బీబీఎల్ ప్రతినిధుల బృందం చెన్నైలో పర్యటించి చెపాక్ స్టేడియంలోని సౌకర్యాలను పరిశీలించింది. ఈ మ్యాచ్‌ను డిసెంబర్ రెండో లేదా మూడో వారంలో నిర్వహించే అవకాశం ఉంది. "ఇంకొన్ని వారాల్లో క్రికెట్ ఆస్ట్రేలియా నుంచి స్పష్టత వస్తుంది. వారి సభ్యులు ఐపీఎల్ మ్యాచ్‌కు హాజరయ్యారు. పూర్తి సమాచారంతో మళ్లీ సంప్రదిస్తామని చెప్పారు" అని టీఎన్‌సీఏ అధికారి ఒకరు తెలిపినట్టు ఆ కథనం పేర్కొంది. సోమవారం చెన్నైలో జరిగిన ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మిన్హాస్, తాత్కాలిక సీఈఓ హేమాంగ్ అమిన్ కూడా సీఏ ప్రతినిధులతో చర్చల్లో పాల్గొన్నారు. ఈ ప్రతిపాదనకు ఆమోదం లభిస్తే, భారత గడ్డపై ఒక విదేశీ ఫ్రాంచైజీ టీ20 లీగ్ మ్యాచ్ జరగడం ఇదే తొలిసారి అవుతుంది. ఇది భవిష్యత్తులో మరిన్ని క్రాస్-లీగ్ సహకారాలకు మార్గం సుగమం చేస్తుందని భావిస్తున్నారు.



# ఆఫ్ఘనిస్థాన్ సిరీస్‌కు భారత జట్టు ప్రకటన.. గిల్‌కు కెప్టెన్సీ, కొత్త ముఖాలకు చోటు!

### జూన్ 6 నుంచి ప్రారంభం కానున్న ఆఫ్ఘనిస్థాన్ సిరీస్

### కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంపిక

### రోహిత్, హార్దిక్‌ల ఎంపికకు ఫిట్‌నెస్ మెలిక

### హర్ష్ దూబే, గుర్నూర్ బ్రార్, ప్రిన్స్ యాదవ్‌లకు తొలిసారి పిలుపు

### సీనియర్ పేసర్ బుమ్రాకు విశ్రాంతి



జూన్ 6 నుంచి ఆఫ్ఘనిస్థాన్ తో జరగబోయే ఏకైక టెస్ట్ మ్యాచ్, మూడు వన్డేల సిరీస్ కోసం బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. ఈ టూర్‌లో టెస్ట్‌తో పాటు వన్డే జట్టుకు కెప్టెన్‌గా యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ వ్యవహరించనున్నాడు. టెస్ట్‌కు వైస్ కెప్టెన్ బాధ్యతలను కేఎల్ రాహుల్‌కు అప్పగించారు. ఆంధ్రా క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డి టెస్టు, వన్డే జట్లకు రెండింటికీ ఎంపికయ్యాడు. వన్డే జట్టులోకి శ్రేయస్ అయ్యర్ తిరిగి రావడమే కాకుండా వైస్ కెప్టెన్ బాధ్యతలనూ దక్కించుకున్నాడు. సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీని వన్డే జట్టుకు ఎంపిక చేశారు. అయితే రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా ఎంపిక వారి ఫిట్‌నెస్ ఆధారంగానే ఖరారవుతుందని సెలెక్టర్లు స్పష్టం చేశారు. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు ఈ సిరీస్ నుంచి విశ్రాంతి కల్పించారు. ఈ సిరీస్ ద్వారా హర్ష్ దూబే, గుర్నూర్ బ్రార్ టెస్టులు, వన్డేల్లో అరంగేట్రం చేయనుండగా.. ప్రిన్స్ యాదవ్ వన్డేల్లో అరంగేట్రం చేయనున్నాడు. మానవ్ సుతార్ టెస్టుల్లో అరంగేట్రం చేయనున్నాడు.

వన్డే జట్టు:

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ (ఫిట్‌నెస్ ఆధారంగా), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్, నితీశ్ కుమార్ రెడ్డి, హార్దిక్ పాండ్యా (ఫిట్‌నెస్ ఆధారంగా), ప్రిన్స్ యాదవ్, హర్ష్ దూబే, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, గుర్నూర్ బ్రార్

టెస్ట్ జట్టు:

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), రిషభ్ పంత్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, నితీశ్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ, మానవ్ సుతార్, హర్ష్ దూబే, గుర్నూర్ బ్రార్

# ధోనీ రిటైర్మెంట్ హింట్ ఇచ్చారా? రైనా వెల్లడించిన ఆసక్తికర విషయం

### ధోనీతో వ్యక్తిగత సంభాషణను బయటపెట్టిన రైనా

### 2027లోనూ ధోనీ ఆడాలని రైనా ఆకాంక్ష

### శరీరం బలహీనంగా ఉందన్న ధోనీ

### చెపాక్ స్టేడియంలో ఫ్యాన్స్‌కు ధోనీ అభివాదం

### రిటైర్మెంట్ హింట్ ఇచ్చారంటూ విశ్లేషణలు

చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) దిగ్గజం ఎం.ఎస్ ధోనీ ఐపీఎల్ భవిష్యత్తుపై సస్పెన్స్ ఇంకా కొనసాగుతూనే ఉంది. అయితే ఆయన వచ్చే సీజన్‌లోనూ ఆడాలని సీఎస్‌కే మాజీ స్టార్ సురేష్ రైనా ఆకాంక్షించాడు. చెపాక్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో చెన్నై ఓటమి తర్వాత 'స్టార్ స్పోర్ట్స్'తో రైనా మాట్లాడాడు. ఈ సందర్భంగా ధోనీ రిటైర్మెంట్‌పై వారిద్దరి మధ్య జరిగిన ఒక సంభాషణను పంచుకున్నాడు. "నేను ధోనీతో మాట్లాడాను. నువ్వు ఐపీఎల్ 2026 సీజన్‌కు కేవలం మిస్డ్‌కాల్ ఇచ్చావంతే. ఇది లెక్కలోకి రాదు. వచ్చే ఏడాది కచ్చితంగా ఆడాల్సిందేనని నేను అతడితో అన్నాను" అని రైనా వెల్లడించాడు. దానికి ధోనీ స్పందిస్తూ.. "నా శరీరం కొంచెం బలహీనంగా అనిపిస్తోంది" అన్నాడని రైనా తెలిపాడు. అయితే "మేం అవేమీ నమ్మం. నువ్వు వచ్చే ఏడాది ఆడాల్సిందేనని నేను స్పష్టం చేశాను" అని రైనా వెల్లడించాడు. ఇది ధోనీ వ్యక్తిగత నిర్ణయమైనప్పటికీ అతను మాత్రం పాజిటివ్‌గానే ఉన్నట్లు తనకు అనిపించిందని తెలిపాడు. ధోనీ ఈ సీజన్ మొత్తం తుది జట్టులో లేడు. కనీసం స్టేడియంలో కూడా కనిపించలేదు. కానీ నిన్న అతణ్ని చెపాక్‌లో చూసి ఫ్యాన్స్ భావోద్వేగానికి గురయ్యారు. టీమ్ ఫొటోగ్రాఫ్ కోసం మైదానంలోకి రాగానే స్టేడియం దద్దరిల్లింది. ఎలాంటి స్పీచ్ ఇవ్వకుండానే, బౌండరీ లైన్ వెంట నడుస్తూ అభిమానులకు అభివాదం చేశాడు. 44 ఏళ్ల ధోనీ చెపాక్ హోమ్ గ్రౌండ్‌లో కనిపించడం ఇదే చివరిసారి కావచ్చనే బాధతో ఫ్యాన్స్ భావోద్వేగంతో నినాదాలు చేశారు. మరోవైపు రైనాతో ధోనీ వ్యాఖ్యలు, చెపాక్‌లో కనిపించి అభివాదం చేయడం ఆయన రిటైర్మెంట్ హింట్ అయ్యుండొచ్చని పలువురు విశ్లేషిస్తున్నారు.



మన దునియా

RNI Number

మన అక్షరం - మన ప్రపంచం

## తిలక్ వర్మతో అఫైర్ అంటూ వార్తలు... ప్రకటన విడుదల చేసిన శ్రీలీల టీమ్

**నటి శ్రీలీల, క్రికెటర్ తిలక్ వర్మపై వస్తున్న పుకార్లపై స్పందన**

**డేటింగ్ వార్తలు పూర్తిగా నిరాధారమైనవి, అవాస్తవమని ప్రకటన**

**ఇద్దరూ ఇప్పటివరకు కనీసం కలుసుకోలేదని స్పష్టం చేసిన టీమ్**

**నిజానిజాలు తెలుసుకోకుండా కథనాలు ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి**



ప్రముఖ నటి శ్రీలీల, యువ క్రికెటర్ తిలక్ వర్మ మధ్య ప్రేమాయణం నడుస్తోందంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి ఆమె టీమ్ ఫుల్‌స్టాప్ పెట్టింది. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అవన్నీ పూర్తిగా నిరాధారమైన, అవాస్తవ కథనాలని అధికారికంగా స్పష్టం చేసింది. ఈ మేరకు శ్రీలీల బృందం ఒక ప్రకటన విడుదల చేసింది."శ్రీలీల, తిలక్ వర్మకు సంబంధించి వ్యాప్తి చెందుతున్న పుకార్లు పూర్తిగా నిరాధారమైనవి, అసత్యమైనవి. వారిద్దరూ ఇప్పటివరకు ఒకరినొకరు కనీసం కలుసుకోలేదు, మాట్లాడుకోలేదు కూడా. ఈ ఊహాగానాల్లో ఎలాంటి వాస్తవం లేదు. వాస్తవ నిర్ధారణ లేకుండా ఇలాంటి కల్పిత కథనాలను ప్రచారం చేయవద్దని కోరుతున్నాం," అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ సోషల్ మీడియా ఖాతాలతో పాటు పాటు కొన్ని మీడియా వేదికల్లోనూ కథనాలు వెలువడిన నేపథ్యంలో శ్రీలీల టీమ్ ఈ వివరణ ఇచ్చింది. వ్యక్తిగత విషయాలపై వార్తలు రాసేటప్పుడు మీడియా, సోషల్ మీడియా యూజర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ధృవీకరించని సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దని విజ్ఞప్తి చేసింది. సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలపై తరచూ ఇలాంటి పుకార్లు రావడం సహజమే అయినప్పటికీ, ఈ ప్రచారం ఎక్కువ కావడంతో వెంటనే స్పందించి పుకార్లకు అడ్డుకట్ట వేయాలని శ్రీలీల బృందం నిర్ణయించుకుంది. ఈ అధికారిక ప్రకటనతో శ్రీలీల, తిలక్ వర్మ రిలేషన్‌షిప్‌పై వస్తున్న ఊహాగానాలకు తెరపడినట్లయింది.

## ప్రతిసారి మగాడిదే తప్పని చెప్పలేం: జయం రవికి అండగా మీరా చోప్రా

తమిళ చిత్ర పరిశ్రమలో (కోలీవుడ్) నటుడు జయం రవి విడాకుల వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారడమే కాకుండా, పరిశ్రమలోని ప్రముఖులు ఆయనకు అనుకూలంగా, వ్యతిరేకంగా చీలిపోయే పరిస్థితిని తెచ్చింది. విడాకులు మంజూరయ్యే వరకు తాను సినిమాల్లో నటించనని, తన చిత్రాలను విడుదల చేయనివ్వనని జయం రవి ప్రకటించడం, పెళ్లయిన నాటి నుంచి తాను నరకం అనుభవించానని మీడియా ముందు కన్నీరు పెట్టుకోవడం తీవ్ర చర్చనీయాంశమైంది.దీనికి తోడు, జయం రవితో లింక్ చేస్తూ ప్రచారంలోకి వచ్చిన గాయని కెనీషా.. నాటకీయంగా ఆయనతో తన అనుబంధానికి ఫుల్ స్టాప్ పెట్టేశానని ప్రకటించింది. మరోవైపు జయం రవి భార్య ఆర్తి 'నిద్రపోతున్న సింహాన్ని లేపవద్దు' అంటూ హెచ్చరించడం, ఆమెకు సీనియర్ నటి ఖుష్బూ మద్దతుగా నిలవడంతో ఈ వివాదం మరింత ముదిరింది.ఈ నేపథ్యంలో ఒకప్పటి కథానాయిక మీరా చోప్రా జయం రవికి బాసటగా నిలుస్తూ సోషల్ మీడియా వేదికగా రంగంలోకి దిగడం ఆసక్తికరంగా మారింది. జయం రవితో సౌత్ సినిమాల్లో నటించే సమయం నుంచి తనకు మంచి పరిచయం ఉందని మీరా చోప్రా గుర్తుచేసుకున్నారు. జయం రవి విడాకుల వార్తలపై స్పందిస్తూ.. "ప్రతిసారి తప్పు మగవాడిదే అని చెప్పలేం. మహిళల పక్షాన ఉన్న చట్టాలను కొందరు దుర్వినియోగం చేస్తున్న సందర్భాలను కూడా నేను చూశాను. కాబట్టి పురుషుడి వైపు ఉన్న వాదనను కూడా వినాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నాకు తెలిసినంత వరకు జయం రవి చాలా మంచి వ్యక్తి. ఆయన విషయంలో నిజం గెలుస్తుందని, న్యాయం దక్కుతుందని ఆశిస్తున్నాను" అని ఎక్స్ వేదికగా జయం రవికి పూర్తి మద్దతు ప్రకటించారు.మీరా చోప్రా సినీ నేపథ్యం: దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఎస్.జె. సూర్య దర్శకత్వంలో వచ్చిన 'అన్బే ఆరుయిరే' చిత్రంతో మీరా చోప్రా కోలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత తెలుగులో 'బంగారం', 'వాన' వంటి పలు చిత్రాల్లో నటించి మెప్పించారు. గతంలో ఒక సినిమా దర్శక, నిర్మాతలపై ఆమె చేసిన పోరాటం అప్పట్లో మీడియాలో పెద్ద సంచలనంగా మారింది. ఆ తర్వాత దక్షిణాది చిత్రాలకు దూరమై బాలీవుడ్ (హిందీ) వైపు దృష్టి సారించిన ఆమె, ఇటీవల విడుదలైన సైలెంట్ మూవీ 'గాంధీ టాక్స్'కు నిర్మాణ భాగస్వామిగా కూడా వ్యవహరించారు.







## రామ్ చరణ్ తో తన జోడీని చిరంజీవి-శ్రీదేవి కాంబోతో పోల్చిన జాన్వీ కపూర్

**రామ్ చరణ్‌తో తన జోడీపై ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఉన్నారని చెప్పిన జాన్వీ కపూర్**

**చిరంజీవి-శ్రీదేవి హిట్ పెయిర్ వల్లే ఈ అంచనాలు ఏర్పడ్డాయని వెల్లడి**

**రామ్ చరణ్ అత్యుత్తమ వ్యక్తి అని, అతడితో పనిచేయడం అద్భుతంగా అనిపించిందని వ్యాఖ్య**

**దర్శకుడు బుచ్చిబాబు తనను ఎంతో మార్చారని, బెస్ట్ ఫ్రెండ్ అయ్యారని ప్రశంస**

**'పెద్ది' చిత్రం జూన్ 4 థియేటర్లలో విడుదల**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో కలిసి నటిస్తున్న 'పెద్ది' సినిమా విడుదల కోసం ఎదురుచూస్తున్న నటి జాన్వీ కపూర్, ముంబైలో సోమవారం జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చరణ్‌తో తన జోడీపై ప్రేక్షకులు పెట్టుకున్న అంచనాల గురించి ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రామ్ చరణ్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాన్వీ కపూర్ మాట్లాడుతూ, "మా ఇద్దరి మధ్య ఒక ప్రత్యేకమైన అనుబంధం ఉందని నేను అర్థం చేసుకోగలను. గతంలో చిరంజీవి గారు, మా అమ్మ శ్రీదేవి ఆన్ స్క్రీన్ జోడీని ప్రేక్షకులు ఎంతగానో ఆదరించారు. ఇప్పుడు మమ్మల్ని వెండితెరపై చూడాలని వారు ఆసక్తిగా ఉన్నారు. ఇంత ప్రత్యేకమైన చిత్రంలో అతడితో కలిసి పనిచేయడం ఒక అద్భుతంలా అనిపించింది. అతడు నిజంగా అత్యుత్తమ వ్యక్తి" అని తెలిపారు.చిత్ర దర్శకుడు బుచ్చిబాబు సానాపై కూడా జాన్వీ ప్రశంసలు కురిపించారు. "మేము రెండేళ్లుగా ఈ సినిమా కోసం పనిచేస్తున్నాం. బుచ్చి గారు చూడటానికి చాలా అమాయకంగా కనిపిస్తారు, కానీ నిజానికి ఆయన అలా కాదు. ఇండియాలోనే ఆయన రౌడీయెస్ట్ డైరెక్టర్. నిజాయతీగా చెప్పాలంటే ఆయన నన్ను ఎన్నో విధాలుగా మార్చారు. నాకు బెస్ట్ ఫ్రెండ్ అయ్యారు. రోజులో ఒక్కసారైనా ఆయనకు ఫోన్ చేసి మాట్లాడాల్సిందే" అని ఆమె వివరించారు. ఈ చిత్రంలో దివ్యేందు, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'పెద్ది' చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com